# ఎంబిబిఎస్‌కు విదేశాలున్నాయి

**• లోకల్‌గా సీటు రాలేదని దిగులు వద్దు • ఇక్కడకన్నా చవక • ఎంసిఐ గుర్తింపు**

**• మెడికో అబ్రాడ్ రాజారామ్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ**



దేశంలో వైద్యవిద్య సంపన్నులకే అందుబాటులోకి వెళ్ళిపోతున్న నేపథ్యంలో ఎందరో ఔత్సాహికులైన విద్యార్థులు అందునా మధ్యతరగతివారు ఆశలు చంపుకోలేక, అలా అని దేశంలోనే ఏదో ఒక యూనివర్శిటీలో వైద్యవిద్య చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. సేవాభావంతో వైద్య వృత్తి చేపట్టి సమాజానికి సేవచేయాలని, దీనార్తులు, రోగార్తులను ఆదుకోవాలని తపనపడేవారికి మార్గాంతరమే లేకుండా పోయింది. ఈ స్థితిలో ఉన్న విద్యార్థులకు విదేశాలలో వైద్యవిద్య చదువుకునే అవకాశం కల్పించేందుకు అనేక యూనివర్శిటీలు ఆహ్వానాలు పలుకుతున్నాయి. అమెరికా, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, రష్యా, జర్మని, ఫిలిప్పిన్స్, బెలూరస్, చైనా దేశాలు పెద్దయెత్తున భారతీయ విద్యార్థులను చేర్చుకుని మంచి ప్రమాణాలతో కూడిన విద్య నివ్వడానికి ఆహ్వానాలు పలుకుతున్నాయి. ఇప్పటికే ఎందరో విద్యార్థులు వీటిలో చేరి చదువుకుంటున్నారు. విదేశాలలో చదువుకునే విద్యార్థులు తిరిగి వచ్చాక ఎంసిఐ క్వాలిఫైంగ్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది. ఎంసిఐ పరీక్ష భయానికి చాలా మంది పిల్లలు వెనకాముందూ ఆడుతుంటారు. విదేశాలలో వైద్య విద్య చదువుకోగోరే విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి సకల సదుపాయాలు, సేవలు కల్పించి ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్టనర్ వి. రాజారామ్‌గారితో ఈ విషయమై మాట్లాడినప్పుడు ఆయన అనేక ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.

☛ దేశంలో డాక్టర్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న అధికారిక సమాచారం ప్రకారం మనకు ఇప్పుడున్న డాక్టర్లుకాక మరో 6 లక్షల మంది అవసరముంది. తెలుగు రాష్ట్రాలలో 7 వేల మెడికల్ సీట్లు మాత్రమే ఉన్నాయి. వీటి కోసం దాదాపు లక్షమంది విద్యార్థులు పోటీపడుతుంటారు. ప్రభుత్వ కాలేజీలలో పరిమిత సీట్లు, రిజర్వేషన్ల వల్ల సీట్ల లభ్యత మహాకష్టంగా ఉంటుంది.

☛ ప్రైవేట్ కాలేజీలలో ఫీజులు అతి భారీగా ఉండడం వల్ల మధ్యతరగతి పిల్లలు చేరేందుకు ఎలాంటి ఆస్కారమూ కనిపించడంలేదు. వీరందరినీ దేశీయంగా తయారుచేయడం సాధ్యపడే అంశం కాదు కాబట్టి విదేశీ వర్శిటీలలో చదువుకోవడానికి వెళ్ళక తప్పదు. మనసులో కోరిక మనసులోనే చంపేసుకోడం కంటే మన స్థాయికి తగ్గ విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకుని చదువుకోవడం హాయైనపని.

☛ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) గుర్తింపు ఉన్న కాలేజీలను జాగ్రత్తగా ఎంచుకుంటే ఎలాంటి రిస్క్ ఉండదు. విదేశీ మెడిసిన్ కోర్సుకు ఎంట్రెన్స్ టెస్టల బెడద ఉండదు. డొనేషన్ల బాధ అంతకన్నా ఉండదు. అందుకని చాలా మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు విదేశీ మెడిసిన్ చదువుకు మొగ్గు చూపుతున్నారు.

☛ విదేశీ వర్శిటీలను ఎంచుకునేటప్పుడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కొంచెం కేర్‌ఫుల్‌గా ఉండాలి. ఎంచుకునే యూనివర్శిటీ సర్టిఫికెట్‌కు గ్లోబల్ వాలిడిటీ ఉందో లేదో గమనించుకోవాలి. ఇంటర్నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరక్టరీలో లిస్టయిందో లేదో చూసుకోవాలి. వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ రూపొందించిన వరల్డ్ డైరక్టరీ ఆఫ్ మెడికల్ స్కూల్స్ గుర్తింపు ఉందో గమనించుకోవాలి. ఇది ఆషామాషీ డైరక్టరీ కాదు. ఇందులో ఆస్ట్రేలియా, అమెరికా, యుకె, కెనడా దేశాలు పాలుపంచుకున్నాయి. ఫౌండేషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి లిస్టను కూడా ఒకసారి చూడాలి. ఎసిఐ రికగ్నిషన్ ఉందో లేదో ఎలాగూ చూస్తారు కదా..!

☛ ఏ దేశంలో వైద్యవిద్య చదివినా ఎంసిఐ వారి క్వాలిఫయింగ్ టెస్ట రాయడం తప్పనిసరి. ఎంసిఐ పరీక్ష అనగానే అదేదో భయంకరమైన అగ్నిపరీక్షలా చాలా మంది భయపడుతుంటారన్నమాట నిజమే! కానీ విదేశాలలో చదువుకునే రోజులలోనే సమగ్రంగా, లోతుగా అన్ని సబ్జెక్టులు చదువుకుంటే ఎంసిఐ పరీక్షపాసవడం పెద్ద కష్టమేమీకాదు.

☛ ఎంసిఐ పరీక్షను మూడుసార్లకు మించి రాయకూడదన్న నిబంధన ఎక్కడాలేదు. అలా ఎవరైనా చెప్పారంటే అది కేవలం వదంతి మాత్రమే!

☛ ఎంసిఐ టెస్ట్‌గా పేరున్న ఈ పరీక్ష అసలు పేరు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ స్క్రీనింగ్ టెస్ట (ఎఫ్ఎంజిఇ) దీన్ని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్‌బిఇ) వారు నిర్వహిస్తారు. ఈ పరీక్ష యేడాదికి రెండుసార్లు జూన్, డిసెంబర్ మాసాలలో జరుగుతుంది. ఈ పరీక్షను ఇన్నిసార్లే రాయాలని, ఇన్ని సిట్టింగ్స్‌లో క్లియర్ చేయాలని ఎక్కడాలేదు. ఇది వరకు ఈ పరీక్ష ఓసిఆర్ షీట్ ఫార్మాట్‌లో జరిగేది. ఇప్పుడు కంప్యూటర్ బేస్డ్ ఫార్మాట్ (సిబిటి)లో జరుగుతోంది. ఇలా సిబిటి పద్ధతిలోకి మార్చేయడం వల్ల అన్ని ప్రధాన నగరాలలో ఈ పరీక్ష రాసే సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

☛ మా పిల్లలకు ఎంసిఐ స్క్రీనింగ్ టెస్ట్, యుఎస్ఎంఎల్ఇ కోసం సిద్ధం కావడానికి అవసరమైన స్టడీమెటీరియల్‌ను వారికి అందుబాటులో ఉంచుతాం. గైడ్‌లైన్స్ ఫర్ సెల్ఫ్ స్టడీ అనే ఇ-క్లాస్, ఇ-బుక్స్ వంటి హ్యాండవుట్స్‌ను వారికి అందజేస్తాం.

☛ మొదట్లో విదేశాలలో మెడిసిన్ అనగానే మనపిల్లలు రష్యాకు మొగ్గుచూపేవారు. ఆ దేశంతో మనకున్న బలమైన స్నేహసంబంధాల వల్ల సహజంగానే పిల్లలు ఆ దేశాన్ని ఎంచుకునేవారు.

☛ ఏ విశ్వవిద్యాలయానికి వెళ్ళాలనుకున్నా, ఎంచుకోదలచుకున్న దేశం ఏదైనా భద్రత, ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, అందుబాటులో ఫీజులు, ఇతర ఖర్చులు- వగైరాలను దృష్టిలో ఉంచుకోవాలి.



☛ విదేశాలలో మేం సజస్ట్ చేసే యూనివర్శిటీలలో ఫీజు ఎందుకు తక్కువగా ఉంటోంది. మన దేశంలో ఫీజులు అదిరిపోతుంటే అక్కడ ఎందుకు తక్కువగా ఉంటున్నాయి? చదువుల స్టాండర్డ్స్ తక్కువగా ఉంటాయా? అని చాలా మంది అనుమానిస్తుంటారు. మేం సూచిస్తున్న యూనివర్శిటీలు ప్రభుత్వం నడిపే వర్శిటీలు. వాటికి ప్రభుత్వం నుంచి కావాల్సినంత ఫండింగ్ ఉంటుంది. విద్యార్థులను దోపిడీచేసి బతికేయాల్సిన అవసరం వాటికిలేదు. కనుక అక్కడ ఫీజులు నామినల్‌గా ఉంటాయి. చైనా కమ్యూనిస్టు దేశం. రష్యా ఒకనాడు కమ్యూనిస్టు భావజాలంతో బతికి రెండో అగ్రరాజ్యంగా బతికిన దేశం. అక్కడ విద్యాసంస్థలు, ప్రజారోగ్యం వగైరాలను ప్రభుత్వమే చూస్తుంది. అందుకని వాటిల్లో ప్రాథమిక సదుపాయాలు సమృద్ధిగా ఉంటాయి. అక్కడ ల్యాబ్‌లు, పరికరాలు, భవనాలు అన్నీ సకలసదుపాయాలతో ఉంటాయి.



☛ అమెరికాలో లాగా ఈ దేశాలలో చదువుకుంటూ సంపాదించుకోడానికి కుదర్దు. విద్యార్థులకు ఇచ్చేది చదువులవీసా కనుక ఉద్యోగం చేయడానికి అది ఉపకరించదు.

☛ విదేశాలలో చదువుకోడానికి వెళ్ళిన విద్యార్థుల బాగోగులు, యోగక్షేమాలు, వాళ్ళ చదువులు ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య ఒక కమ్యునికేషన్ ఉండడానికి మేం డీల్ చేస్తున్న అన్ని యూనివర్శిటీలలోనూ పేరెంట్స్ అసోసేషియన్స్ ఏర్పాటుచేశాం. చైనాలో విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఎల్ఎంయు, బెలూరస్‌లో పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ బెలూరస్ ఉన్నాయి.

☛ ప్రతీ మధ్య తరగతి కుటుంబం నుంచి ఒక డాక్టరయినా ఉండాలనే ఆశయంతో మా మెడికో అబ్రాడ్‌ను ఏర్పాటుచేశాం. అందుకని పిల్లలను విదేశాలకు పంపేటప్పుడు అన్ని ప్రధాన అంశాలను ఎంతో జాగ్రత్తగా దృష్టిలో ఉంచుకుని పిల్లలకు, వారి తల్లిదండ్రులకు సలహా ఇస్తుంటాం. మా సంస్థ పుట్టి ఇప్పటికి 14 సంవత్సరాలైంది. ఇన్నేళ్ళలో దాదాపు 2వేల మంది విద్యార్థులను వివిధ దేశాలలో వైద్యవిద్య చదువుకునేందుకు పంపించాం. వారిలో చాలా మంది చదువులు కంప్లీట్ చేసి ఇక్కడ ఎంసిఐ అర్హత పరీక్ష క్లియర్ చేసి పిజికోర్సులు చేసి మంచి మంచి ఆస్పత్రులలో డాక్టర్లుగా స్థిరపడిన వారున్నారు. మా సర్వీసులు నచ్చి అదే కుటుంబాల నుంచి మరికొందరు పిల్లలు మా ద్వారా విదేశాలకు వెళ్ళిన ఉదంతాలున్నాయి.

☛ మా సంస్థకు ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికేషన్ ఉంది. మేం డీల్ చేసే విశ్వవిద్యాలయాలతో నేరుగా ఆథరైజేషన్ ఉంది. క్యాంపస్‌ల వద్ద మా కేర్‌టేకర్‌లు ఉంటారు. వారు విద్యార్థులను నిరంతరం కనిపెట్టుకుని ఉంటారు. వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు విచారిస్తుంటారు. చదువుకునే రోజులలో వారికి అవసరమైన స్టడీమెటీరియల్‌ను వారికి ముందుగానే అందిస్తుంటాం. మా వెబ్ సైట్‌లో వారికి ఉపయోగపడటాయనుకున్న ప్రతీ సైట్ లింకును అప్ చేస్తాం. అనేక లైబ్రరీల లింకులను కూడా అందుబాటులో ఉంచుతాం.

☛ మేం ఎంచుకునే విశ్వవిద్యాలయాలు కనీసం 60-70 సంవత్సరాలుగా వైద్యవిద్యలో నిలబడిపోయినవే! ప్రభుత్వ విశ్వవిద్యాలయాలనే ఎంపకిచేస్తున్నాం. వాటికి మన ఎంసిఐ గుర్తింపు కూడా ఉండేలా జాగ్రత్తపడుతున్నాం. అందువల్ల వర్శిటీల క్రెడిబిలిటీకి వచ్చిన ఇబ్బందేం ఉండదు. మధ్యతరగతి వారికి మ్యాచ్ అయ్యేవే ఉంటాయి. అందుకని ఆ తరగతుల వారు ధైర్యంగా చదువుకోడానికి ఆ దేశాలకు వెళ్ళవచ్చు.

☛ మేం ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాలలో చైనా, బెలూరస్ ఉన్నాయి. తల్లిదండ్రులు, విద్యార్థులతో మాకున్న అనుభవాలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. చైనాలో మేము లియానింగ్ మెడికల్ యూనివర్శిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాం. ఇది 1946లో ఏర్పాటైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) లిస్ట్ చేసిన యూనివర్శిటీ ఇది. ఇక్కడ చాలా మంది తెలుగుపిల్లలు చదువుకుంటున్నారు. అమెరికా, కెనడా, జర్మనీ, ఇటలీ వంటి 34 దేశాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. అమెరికా, బ్రిటన్ దేశాలలో శిక్షణ పొందిన బోధనా సిబ్బందే ఇక్కడ ఉంది. ఇంగ్లీషు బాగా మాట్లాడతారు. చైనాలో చదువు అంటే భాష విషయంలో భయపడుతుంటారు. ఈ యూనివర్శిటీలో ఆ బాధలేదు. యూరోప్‌కు చెందిన బెలూరస్ నగరానికి చెందిన గోమెల్ యూనివర్శిటీ కూడా ఇలాంటిదే. చక్కని సదుపాయాలు, బోధన కలిగిన మంచి యూనివర్శిటీ! మధ్యతరగతులు ఎంచుకోడానికి ఈ రెండు యూనివర్శిటీలు ఉత్తమమైనవిగా భావించి వాటికి ప్రాధాన్యమిస్తున్నాం.

☛ చాలా మంది తల్లిదండ్రులు వాతావరణం ఎలా ఉంటుందో, ఆహారం విషయంలో ఎన్ని బాధలు పడాలో, భాష విషయంలో ఎన్ని సమస్యలుంటాయో అని బాధపడుతుంటారు. ఈ వర్శిటీలలో వీరు భయపడుతున్న సమస్యలేవీ ఉండవు. అక్కడ చక్కగ అచ్చ తెలుగు ఆహారమే దొరుకుతుంది. తెలుగు క్యాంటిన్‌లు ఉన్నాయి. వాతావరణం కూడా కాలుష్యం లేకుండా హాయిగా ఉంటుంది. భాష విషయంలో భయమే అక్కర్లేదు. ఇంగ్లీషు బాగా చెలామణీ అవుతుంది.



విద్యాప్రభ Mon, 15 August 2016
epaper.prabhanews.com/c/12523787